# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్**

పాపన్నపేట మండలం (శుభోదయం రిపోర్టర్ ఎం రవీందర్):




మహిళలు అన్ని రంగాల్లో రాణించి స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్వయం ఉపాధి కల్పన కుట్టు మిషన్ శిక్షణ కల్పించనున్నట్లు ఈ సదవకాశాన్ని మహిళలు అందిపుచ్చుకుని లబ్ధి పొందాలని పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ తెలిపారు.శనివారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని చేనేత సహకార సంఘ భవనంలో మహిళా స్వయం సహాయక ఉపాధి శిక్షణ కార్యక్రమం సిడిపిఓ వెంకటరమణమ్మ ,ఎంపీడీఓ విష్ణువర్ధన్, తహసీల్దార్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందాలన్న తలంపుతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రోత్సాహంతో గ్రామీణ మహిళలకు కుట్టుమిషన్,జూట్ బ్యాగుల, యువతకు కారు డ్రైవింగ్, మొబైల్ ఫోన్ రిపేరింగ్,మోటార్ సైకిల్ రిపేరు తదితర ఉపాధి కల్పన 30రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ఈశిక్షణలో మహిళలు శ్రద్ధతో శిక్షణ పొంది నైపుణ్యం సాధించడం మూలంగా ఒకరిపై ఆధార పడకుండా తామే స్వయంగా ఓ వ్యాపార వాణిజ్య సంస్థలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా లబ్ది పొందగలుగుతారని సూచించారు.అనంతరం సిడిపిఓ వెంకటరమణమ్మ మాట్లాడుతూ మహిళలు ఒకరి పై ఆధార పడకుండా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని మహిళలు అందిపుచ్చుకుని శిక్షణలో ప్రావీణ్యం సంపాదించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ శిక్షణ సమయంలో భోజనసదుపాయం కల్పిస్తున్నట్లు సూచించడం మహిళా స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమానికి ఇస్తున్న ప్రోత్సాహం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విష్ణువర్ధన్,తహసీల్దార్ సతీష్,ఉప సర్పంచ్ సద్దాం హుసేన్, నాయకులు ఖలీం,శివయ్య, వార్డు సభ్యులు శ్రీనివాస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ ఆధ్వర్యం లో 4, 5, 28,29,30 డివిజన్ల లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

**డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి**

రామగుండం మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 4, 5, 28,29,30 డివిజన్లలో రెండవ రోజు శనివారం సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కొనసాగింది. గోదావరి పుష్కర ఘాట్ , గంగా నగర్ ఫ్లై ఓవర్ , భీమయ్య కాలనీ పవర్ హౌస్ కాలనీ,పాముల పేట హౌజింగ్ బోర్డు కాలనీ లింగాపూర్, ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాల్లో వీధులు ఊడ్చి శుభ్రం చేయడంతో పాటు మురుగు నీటి కాలువ ల్లో పూడిక తీసి తరలించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ,డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి కార్యక్రమాన్ని పర్య వేక్షించారు.సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, సంపత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, సి ఓ లు ఊర్మిళ శ్వేత ఎకో వారియర్స్ ప్రతినిధి మహేందర్ ఆర్ పి లు పాల్గొన్నారు. ఆది వారం 1, 6, 7, 8, 24, 31 డివిజన్లలో ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుంది.

## విశ్వబ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**50 సంవత్సరాల వయసు వారికి పెన్షన్ ఇవ్వాలి**
**సీఎం రేవంత్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్**

పెద్దపల్లి జిల్లా, స్టాఫ్ రిపోర్టర్- (శుభోదయం న్యూస్):



రాష్ట్ర వ్యాప్తంగా విశ్వ బ్రాహ్మణులను అన్ని విధాలు గా ఆదుకుంటామని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు & రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.ఈ మేరకు హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే శనివారం మర్యాద పూర్వకంగా కలిసి విశ్వ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందించారు. ప్రధానంగా విశ్వబ్రాహ్మణుల కు 50 సంవత్సరాల వయసు వారికి పెన్షన్ ఇవ్వాలని కోరారు. అలాగే పుస్తె-మట్టలు తయారీ విషయంలో కేవలం వారికే అవకాశం ఇవ్వాలన్నారు. జువెల్లరీ షాపులలో వీటిని అమ్మకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.విశ్వ బ్రాహ్మణులు ప్రధానంగా సూక్ష్మ పరంగా(కంటిచూపు) పనులు నిర్వహిస్తారన్నారు. అందుకే కేవలం వీరి విషయం లో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రభుత్వ పరంగా ఉపాధి, భద్రతా కల్పించాలని సీఎం ను కోరారు.ఆయన వెంట పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు, దానం నాగేందర్ తదితరులు ఉన్నారు.

## పాపన్నపేటలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

**మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర చాకలి పాపయ్య**

పాపన్నపేట మండలం, రిపోర్టర్ ఎం రవీందర్ (శుభోదయంన్యూస్):



మండల కేంద్రమైన పాపన్నపేటలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద శనివారం రోజు సామాజిక విప్లవ ఉద్యమ నేత సావిత్రిబాయి పూలే 194 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర చాకలి పాపయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంత రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దాదాపు 200 సంవత్సరాల క్రితం దేశంలోని సనాతన భావాలపై,మూఢ నమ్మకాల పై తిరుగు బాటు చేస్తూ అక్షరాన్ని ఆయుధంగా మలిచిన దేశ ప్రథమ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. నేటి తరానికి ఈమె సేవలు స్ఫూర్తి దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పర్వయ్య,అరుణ్ కుమార్,అర్.మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా బాలికల వసతి గృహం లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ

బీర్కూర్(శుభోదయం న్యూస్):



బీర్కూర్ గ్రామంలోని కస్తూరిబా బాలికల వసతి గృహంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా పాఠశాలలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్టు గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ పేర్కొన్నారు. ధర్మతేజ మాట్లాడుతూ మహిళల విద్య కోసం సావిత్రిబా యి త్యాగం విద్యనే ఆయుదంగా చేసుకొని సమానత్వం కోసం పోరాడిన వారి జీవితం అందరికీ మార్గదర్శకమని అన్నారు. సావిత్రిబాయి ఆశయాలను కొనసాగిస్తూ జ్ఞాన దీపాలను వెలిగిస్తూ విలువల బాటలో విలువల బాటలో విద్యార్థులను నడిపిస్తున్న ప్రతి మహిళా ఉపాధ్యాయులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గాంధీ చౌక్ లో గ్రామ పెద్దల ఆధ్వర్యం లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ కార్యదర్శి గంగారం, వార్డు సభ్యులు హైమద్,దులిగే విజయ్, రమేష్,శివ యాదవ్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు



బీర్కూర్(శుభోదయం న్యూస్):

సంఘసంస్కర్త భారత దేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ నాయకులు బాన్సువాడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘసంస్కర్త, రచయిత్రి సావిత్రిబాయి పూలే గారి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారు మహిళలకు, బలహీన వర్గాలకు విద్యా విషయంలో అందించిన సేవలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైషయ్య డివిజన్ అధ్యక్షులు దేశాయ్ పేట్ ప్రశాంత్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి నేరే నర్సింలు డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు బాన్సువాడ మాల మహానాడు అధ్యక్షులు మల్లూరు సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి డివిజన్ ముఖ్య సలహాదారు వాగ్మారే మారుతీ,డివిజన్ నాయకులు దోనకంటి వినోద్ కుమార్ హైమద్,బేగరి డాక్టర్ సాయిలు, అంబేద్కర్ సంఘ అధ్యక్ష కార్యదర్శి కమ్మరి నర్సింలు,ఎర్రోళ్ల సాయిలు, బేగరి సాయిలు పాల్గొన్నారు

## బాలానగర్ సి.ఐ.కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన కర్కనాగరాజు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్):




నూతన సంవత్సరం పురస్కరించుకొని హెచ్.ఏ.ల్ పరిశ్రమకు చెందిన యూనియన్ నాయకులు బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నర్సింహారాజు గారిని స్టేషన్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి టి.టి.డి దేవస్థానం కు చెందిన డైరీ ని ఇచ్చి వారికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వైసెప్రెసిడెంట్ కూతాడి కృష్ణా, జాయింట్ సెక్రటరీ వడ్డే నాగార్జున,ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు భాస్కరావు తదితరులు పాల్గొన్నారు.

## పాత లింగాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుల తల్లి సావిత్రిభాయ్ పూలే గారి జయంతి సందర్బంగా ఆమె పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

పాపన్నపేట మండలం, రిపోర్టర్ ఎం రవీందర్(శుభోదయం న్యూస్):



ఈ సందర్బంగా గ్రామానికి నూతనంగాఎన్నికయినటువంటి సర్పంచ్ నిమ్మళగారి సిద్దప్ప మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ప్రథమ స్థానంలోఉండాలని సూచించారు. ఇందుకు సావిత్రి భాయి పూలే గారే నిదర్శనమని సూచించారు. ఆమె సేవలను గొప్పతనాన్ని గుర్తించి ఈ సంవత్సరం నుండి సావిత్రిభాయి పూలే గారి జయంతిని ఉపాధ్యాయ మహిళా దినోత్సవంగా జరపాలని +.వా విడుదల చేసిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయలు పోచయ్య ,మరియు మహిళా ఉపాధ్యాయురాలు శ్రావణి , సాయి అర్చన , మాధవి లత , అంగన్వాడీ టీచర్స్ స్వరూప మరియు సౌమ్య అలాగే స్కూల్ ఛైర్మెన్ అనిత మరియు గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లి దండ్రులు యువకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భూ లక్ష్మమ్మ దేవాలయంలో వైభవంగా పౌర్ణమి పూజలు డాక్టర్ నరసింహన్ కన్నన్ ఆధ్వర్యంలో అన్నదానం

తెలంగాణ స్టేట్, బ్యూరో దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్):



కంటోన్మెంట్ ఎనిమిదో వార్డు బొల్లారం డబ్బెన్ బజార్ భూలక్ష్మమ్మ దేవాలయంలో శనివారం పౌర్ణమి పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సీనియర్ నాయకులు డాక్టర్ నరసింహన్ కన్నన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు అరవింద్,పూర్ణ చందర్,బాలరాజు,నరేందర్,శ్రీకాంత్ రెడ్డి,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## సి.పి. ఐ సీనియర్ నాయకులు “బోలెమోని”కిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాళి.

**వనపర్తి** : కమ్యూనిస్టు ఉద్యమ నేత ప్రస్తుత సి.పి. ఐ నాయకులు బోలెమోని.నాగన్న అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పార్థీవ దేహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నాగన్న కమ్యూనిస్టు నేతగా, నిస్వార్థ సేవకులుగా ప్రజలకు అందుబాటులో ఉన్నారని ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుమారుడు సీనియర్ జర్నలిస్ట్ రమేష్ మరియు కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.నిరంజన్ రెడ్డి వెంట బి.ఆర్.ఎస్ నాయకులు ఉన్నారు.

